



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

శుక్రవారం | 26 డిసెంబర్ 2025

పేజీలు 8




# కార్యకర్తే 'ప్రతినిధి'



## విధేయతకే అధికారం

-కార్యకర్త నుండి పార్లమెంట్ స్థాయికి ఎదిగిన దొంతం

-వ్యక్తిగతం కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యం,,,

-ప్రచారం కాదు పార్టీ బలోపేతమే లక్ష్యం,,

-అందరి వాడికి అధికార ప్రతినిధిగా గుర్తింపు,,

-హర్షం వ్యక్తం చేస్తున్న తెలుగు తమ్ముళ్లు,,

తెలుగుదేశం పార్టీలో సామాన్య కార్యకర్తకు ఇచ్చే గౌరవం ఎలా ఉంటుందో అందరికీ తెలిసిన విషయమే. గతంలో సామాన్య కార్యకర్తలు ఎటువంటి రాజకీయ కుటుంబానికి చెందిన వారికి ఎమ్మెల్యేలుగా మంత్రులుగా అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీలో నేడు ఎటువంటి రాజకీయ బ్యాక్ గ్రౌండ్ లేకుండానే కేవలం పార్టీ కోసం పనిచేస్తూ ఇచ్చిన పనిని సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఒక సామాన్య కార్యకర్త నేడు టీడీపీ అధికార ప్రతినిధిగా మారారు. అతనే రాజంపేటకు చెందిన టిడిపి కార్యకర్త దొంతం శివప్రసాద్.

2లో..








## అటు తిరుపతి,, ఇటు కడప,, మధ్యలో రాజంపేట

-అభిప్రాయల సేకరణతో ప్రభుత్వ ఎత్తుగడ,,

-అన్ని వైపుల నుండి సాధ్యాసాధ్యాల పరిశీలన,,,

-రాజంపేట జిల్లా కేంద్రం అంశంపై తర్జనభర్జన,,,

-ప్రజల అభిప్రాయం మేరకు మరో ఆలోచన,,,

-అది కాకపోతే ఇది అనే ధోరణిలో ప్రభుత్వం,,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** అటు తిరుపతి ఇటు కడప మధ్యలో రాజంపేట ఇదేదో సినిమా టైటిల్‌లా ఉందిగాని ప్రభుత్వం రాజంపేట జిల్లా కేంద్రం అంశం ఇక్కడి ప్రజల్లో ఉన్న డిమాండ్ కు అది కాకపోతే ఇది అనే ధోరణిలో వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే రాజంపేట, రైల్వే కోడూరు, రాయచోటిని తో అన్నమయ్య జిల్లాగా కొనసాగుతుండడం, గతంలో అన్నమయ్య జిల్లాలో ఉన్న మదనపల్లెను ప్రత్యేక జిల్లాగా ప్రకటించడంతో జిల్లా కేంద్రంగా ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్న రాజంపేట ప్రజలు ప్రస్తుతం రోడ్ ఎక్కారు. ధర్నాలు, రాస్తారోకోలు, బంద్ లు, విజ్ఞప్తులు, వినతులు, ర్యాలీలు ఇలా ఒకటేమిటి అన్ని వర్గాల ప్రజలు రోడ్లపైకి వచ్చి డిమాండ్ నెరవేర్చాలని గట్టిగా గళం విప్పుతున్నారు. అయితే ఈ డిమాండ్ ను నెరవేర్చడమో లేకపోతే ప్రజాభిప్రాయం ప్రకారం మరో దారి చూసేందుకు ప్రభుత్వం చాప కింద నీరులా అభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు సమాచారం అందుతుంది.



### రైల్వే కోడూరు తిరుపతికి, రాజంపేట కడపకి

జిల్లా కేంద్రం అంశం ఈసారి ప్రభుత్వానికి సెగ గట్టిగా తగులుతుండడంతో ఆ సెగ నుండి తప్పించుకోవడానికి కర్ర విరగకుండా పాము చావకుండా అన్నిప్రాంత ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోనే ఆలోచనతో పాటు మరో దారిచూపేలా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం.

### వీరు అటు,వారు ఇటు,,

రైల్వేకోడూరును తిరుపతి

మిగతా 2లో

## ద్వేషించే వారిని సైతం ప్రేమించాలి

-మానవాళికి ఏసుక్రీస్తు సందేశం ఇదే

-నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్:** క్రిస్మస్ పండుగ శాంతి,ప్రేమ,సోదర భావం,త్యాగం వంటి విలువలను సమాజానికి గుర్తు చేస్తుందని రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. క్రిస్మస్ సందర్భంగా రాజంపేట మండలం, గాలివారి పల్లె గ్రామం,హరిజనవాడ నందు చర్చి నందు క్రిస్మస్ వేడుకలకు టిడిపి సీనియర్ నాయకులు కళాధర్‌తో కలిసి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

మిగతా 2లో





## ఘనంగా అటల్ బిహారీ వాజ్ పాయ్ జన్మ దిన వేడుకలు

**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రం లో భారత దేశ మాజీ ప్రధాన మంత్రి భారత రత్న శ్రీ అటల్ బిహారి వాజపై గారి 101వ జన్మదినాన్ని విజయవంతంగా లక్కిరెడ్డిపల్లి కూడలి నందు వినాయక స్వామి గుడి వద్ద విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీనాయక్, మరియు బీజేపీ మండల ఇంచార్జి జానం బాలాజీ యాదవ్, గారి సమక్షంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో బిజెపి కిషాన్ మూర్చ సీనియర్ నాయకులు కోర్లకుంట. కృష్ణ, లక్కిరెడ్డిలల్లి మాజీ అధ్యక్షులు జయచంద్ర నాయుడు, మండల కన్వీనర్ లక్కీ. శశిధర్, సీనియర్ నాయకులు చెంచర్ల. ఆంజనేయులు, రమణ గురు స్వామి, రిటైర్డ్ పంచాయతీ సెక్రటరీ రామాంజినేయులు, మండల నాయకులు అబ్బాస్ అలీ ఖాన్, శంకరప్పా, రామచంద్ర, . నాయకులు విశ్వనాధ్ రాయల్, మైనారిటీ నాయకులు సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష విరమింప చేసిన జేపీసీ నాయకులు,,




**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** రాజంపేట జిల్లా కేంద్రం కోసం నిరహార దీక్ష శిబిరం లో కూర్చున్న గుండ్లూరు మరియు హెచ్.చెర్లోపల్లి గ్రామ వాస్తవ్యులు దీక్ష ను జేఏసీ కన్వీనర్ తరిగోపుల లక్ష్మీనారాయణ సభ్యులు డాక్టర్ నవీన్ చల్లా సుధాకర్, దగ్గుపాటి శ్రీనివాసులు,సుబ్బనరసయ్య, మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవి కుమార్ నాయుడు,జిల్లా మహిళా అధ్యక్ష రాలు అనసూయమ్మ , మాజీ అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు .రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు మందా శ్రీనివాసులు, రాజు, వంశీ, కృష్ణ చైతన్య తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలలో గడికోట శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి పట్టణంలోని బేతల్ కాలనీ నందున్న మిస్పా చర్చిలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించు కుని నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనా వేడుకల్లో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ ప్రేమ, శాంతి, సంతోషాలకు ప్రతీక అని అన్నారు. క్రీస్తు జననం మానవాళికి శుభకరమని పేర్కొన్నారు. క్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, ఆయన కరుణా కటాక్షాలు ప్రజలందరికీ లభించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాల్మన్ రెడ్డి, పాల్ రెడ్డి, జయచంద్రా రెడ్డి, షబ్బీర్, నవరంగ్ నిస్సార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మిధున్ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు



**కలికిరి మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని కలికిరి మండలం వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షుడు వేంపల్లి బావాజీ బుధవారం రాత్రి ఎంపీ మిధున్ రెడ్డి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని సూచించినట్లు తెలిపారు. పార్టీలో విభేదాలు లేకుండా అందరిని కలుపుకొని రాబోవు పంచాయతీ ఎంపీటీసీ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచించడం జరిగింది. ప్రతి కార్యకర్తకు వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సయ్యద్ పాల్గొన్నారు.

## ద్వేషించే వారిని సైతం ప్రేమించాలి



**(మొదటి పేజీ తరువాయి)**ఈ సందరరేగా అయన మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించడానికి ఏసుప్రభు జన్మించారన్న చమర్తి, ద్వేషించే వారిని కూడా ప్రేమించేలా ఏసుప్రభు చేశారని చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు.అదే విధంగా రాజంపేట నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఒకటిగా ఉంటూ అభివ ృద్ధి దిశగా ముందుకు సాగాలని చమర్తి జగన్మోహన్‌రాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి ముఖ్య నాయకులు,చర్చి పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అటు తిరుపతి,, ఇటు కడప,, మధ్యలో రాజంపేట

**(మొదటి పేజీ తరువాయి)**లో కలిపి,రాజంపేట ను కడప లో కలిపేలా అభిప్రాయ సేకరణ జరుగుతున్నట్లు జోరుగా ప్రచారాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే రైల్వే కోడూరు నియోజకవర్గం లో రైల్వే కోడూరు, ఓబులవారిపల్లి, చిట్వేలీ మండలాల ప్రజలు తమకు రాజంపేట జిల్లా కేంద్రంలో కావాలని లేనిపక్షంలో తిరుపతిలో కలపాలని అభిప్రాయాలు వ్యక్తం చేసినట్లు జోరుగా ప్రచారాలు కొనసాగుతున్నాయి. అలాగే పుల్లంపేట పెనగలూరు మండలాల ప్రజలు తమకు రాజంపేట జిల్లా కేంద్రంగా కావాలని లేని పక్షంలో కడపనే జిల్లా కేంద్రంగా ఉంచేల చర్యలు తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నట్లు కూడా ప్రచారాల కొనసాగుతున్నాయి. అలాగే జిల్లా కేంద్రం కోసం తీవ్రంగా ఉద్యమ బాట పడుతున్న రాజంపేట ప్రజలకు తమ న్యాయమైన డిమాండ్ నెరవేర్చకపోతే తమ పూర్వ జిల్లా కడపలో కలుస్తాం కానీ రాయచోటి జిల్లా కేంద్రంగా వద్దని తగేసి చెబుతున్నట్లు జోరుగా వార్తలు వినిపిస్తుంది. అయితే ప్రభుత్వమే జిల్లా కేంద్రం అంశం ఎలాగైనా ఒక గాడికి తీసుకురావాలని అన్ని విధాల ఆలోచిస్తూ అభిప్రాయం సేకరణ చేస్తూ ప్రజల అభిప్రాయాన్ని అన్నిదారుల్లో పరిశీలిస్తూ సాధ్యాసాధ్యాలపై అధ్యాయానం చేస్తున్నారని సమాచారం అందుతుంది. ఒకవైపు రాజంపేట జిల్లా కేంద్రం అంశానికి రైల్వే కోడూరు ప్రజలు కూడా పూర్తి మద్దతు పలుకుతుండడం, ఎటు చూసినా రాజంపేటకు అన్ని అర్హతలు ఉండడం, దీనికి తోడు అన్నమయ్య జిల్లాలో ఉన్న మూడు నియోజకవర్గాలలో రెండు నియోజకవర్గాలు రాజంపేటకు జై కొడుతుండడంతో అన్ని అవకాశాలను ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలిస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తానికి రాజంపేటను జిల్లా కేంద్రం చేయడమా లేదా రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గాల ప్రజల ఆకాంక్షల మేరకు వారి అభిప్రాయాలను గౌరవించి ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. మొత్తానికి రాజంపేట జిల్లా కేంద్రం సెగ ప్రస్తుతం ప్రజల అభిప్రాయ సేకరణతో కొత్త రూపు దాల్చుకున్న ఆశ్చర్యపోయే అవసరం లేదనిపిస్తుందని పలువురు తెలియజేస్తున్నారు. జిల్లా కేంద్రమా లేక తమ అభిప్రాయమా రైల్వే కోడూరు రాజంపేట ప్రజలకు ఎటువంటి న్యాయం జరుగుతుందో వేచి చూడాలి.

# కార్యకర్తే "ప్రతినిధి"





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీ కార్యకర్త 'ప్రతినిధి' అయ్యారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేస్తూ పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తే సామాన్య కార్యకర్త కూడా గొప్ప స్థానానికి ఎదగవచ్చని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధిగా రాజంపేటకు చెందిన దొంతం శివప్రసాద్ నియామకమే నిదర్శనం.రాజంపేట పట్టణంలో అతి సామాన్య కుటుంబం నుంచి అంచలంచలుగా ఎదుగుతూ టిడిపిలో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తూ రాజంపేట ప్రజలకు సుపరిచితుడు, అందరివాడుగా పేరుపొందిన శివ ప్రసాద్ పార్లమెంట్ అధికార ప్రతినిధిగా నియామకం పట్ల తెలుగుదేశం కార్యకర్తలు, రాజంపేట వాసులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### వ్యక్తిగత ప్రయోజనాలు వద్దు,, పార్టీ ప్రయోజనాలే ముద్దు,,

కార్యకర్త స్థాయి నుండి రాజంపేటలో తెలుగుదేశం పార్టీలో పనిచేస్తూ ఎప్పటికప్పుడు తెలుగుదేశానికి కావలసిన అన్ని కార్యక్రమాలలో సహాయ సహకారాలు అందిస్తూ అందరి సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందు ఉంటూ వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని, పార్టీ బాగుంటే ప్రతి నాయకుడు కార్యకర్త బాగుంటారని నమ్ముతూ, ప్రతిపక్షంలో ఉన్న అధికారంలో పక్షంలో ఉన్న పార్టీకి ఎటువంటి ఇబ్బందులు తీసుకురాకుండా తన పరిధి మేరకు ఎంతో హుందాగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ముందుకు వెళ్లడమే శివప్రసాద్ కు పార్లమెంటు స్థాయి పదవి రావడానికి ప్రధాన కారణమని, అలాగే రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి తో పాటు, పార్లమెంటు స్థాయిలో ఉన్న నాయకుల తోనూ మంచి సంబంధాలు ఉండడంతో పార్టీకి పార్లమెంటు స్థాయిలో ప్రతినిధిగా శివ ప్రసాద్ సరైనోడు కార్యకర్తనే తమ అధికార ప్రతినిధిగా టిడిపి నియమించుకుంది. పార్లమెంటు స్థాయి నియామకంలో పార్టీ చేసిన మంచి నియామకంగా రాజంపేట టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధిగా దొంతం శివప్రసాద్ నియామకం నిలుస్తుందనీ పలువురు తెలియజేస్తున్నారు.

### పార్టీకి విధేయుడిని,, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తా : దొంతం శివప్రసాద్

పార్టీకి ఎల్లప్పుడు విధేయుడునని, పార్టీ ఏ బాధ్యతలు ఇచ్చిన వందకు వందశాతం కష్టపడి పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి దొంతం శివప్రసాద్ తెలియజేశారు. తనకు పార్లమెంట్ అధికార ప్రతినిధిగా అవకాశం వచ్చేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని, ముఖ్యంగా రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు కి , టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకి, యువ నేత నారా లోకేష్ కి , అలాగే పార్లమెంటు టిడిపి నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు రుణపడి ఉంటానని, పార్లమెంటు స్థాయిలో అధికార ప్రతినిధిగా టిడిపి బలోపేతానికి కృషి చేస్తూ తనకిచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, మన టిడిపి మన కుటుంబం అనే నినాదంతో ముందుకు వెళ్తామని ఆయన తెలియజేశారు. మొత్తానికి రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధిగా దొంతం శివప్రసాద్ నియామకం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.



## రూ.59 వేలు విలువైన అక్రమ మద్యం సీజ్

**- నిందితుల అరెస్ట్ చేసి రిమాండుకి తరలింపు**

**- రాళ్లబుదుగూరు ఎస్.ఐ ఐ.నరేష్ వెల్లడి**



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : రాళ్లబుదుగూరు పి.ఎస్ పరిధిలో బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో రాళ్ల బుదుగూరు పోలీసులు శాంతిపురం,విజయలాపురం రోడ్డులోని బడుగుమకులపల్లి గ్రామం,శాంతిపురం మండలంలో ఎల్.జయరాం రెడ్డి నివాసం సమీపంలో అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న ఘటనను గుర్తించడం జరిగిందని రాళ్లబుదుగూరు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఐ.నరేష్ తెలిపారు.ఇందులో భాగంగా అదే రోజు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడినదన్నారు.ఇందులో నిందితులుగా ఉన్న బి.సురేష్ బాబు (30),బి.శ్యామలమ్మ వెంకటప్ప (45)లను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.సీజ్ చేసిన వాటిలో జాన్స్ ఒరిజినల్ చాయిస్ డిలక్స్ విస్కీ (90 మి.లీ),960 టెట్రా ప్యాకెట్లు (రూ.48,000/-),అమృత్ సిల్వర్-కప్ రేర్ ఇండియన్ బ్రాండీ (90 మి.లీ),279 సాచెట్లు (రూ.11,160/-),మొత్తం 111.5 లీటర్లు,రూ.59,160 విలువైన మద్యం సీజ్ చేయబడిందన్నారు.ఈ మద్యం కర్ణాటక రాష్ట్రంలోని గుండిశెట్టిపల్లి వైన్ షాపుల నుండి అక్రమంగా సేకరించి,లైసెన్స్ లేకుండా అక్రమంగా విక్రయానికి ఆటోలో రవాణా చేయబడుతోందని తెలిపారు.మధ్యవర్తుల సమక్షంలో సీజ్ చేసి,మద్యం,వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని వెల్లడించారు.

## ప్రేమ,శాంతి,కరుణలకు ప్రతీక క్రిస్మస్ పండుగ

**- క్రైస్తవుల జీవితాలలో ఆనందం వెల్లివిరియాలి**

**- ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రేమ,శాంతి,కరుణలకు ప్రతీక క్రిస్మస్ పర్వదినమని,క్రైస్తవుల జీవితాలలో ఆనందం వెల్లివిరియాలని ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.బెత్లహాం నగరం,పశువుల పాకలో జన్మించి ప్రపంచ మానవాళి ముక్తిమార్గం నేర్పిన కారణజన్ముడు ఏసుప్రభువని కొనియాడారు.బైబిల్ గ్రంథం రచించి ప్రపంచ సౌభ్రాతృత్వానికి బాటలు వేశారన్నారు.జీసస్ చూపిన సన్మార్గంలో అందరూ నడవాలని సూచించారు.భారతదేశంలో అన్నిమతాల వారు కలిసి పర్వదినాలు జరుపుకోవడం ఆనవాయితీ అని,తద్వారా మతసామరస్యంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.జీసస్ కృపాకటాక్షాలతో క్రైస్తవుల ఇంట సంతోషం నిండాలని,ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఏసుప్రభువు ఆశీస్సులతో కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్,ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారథ్యంలో మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధిపథంలో నడవాలని కోరుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

## 10 కేజీలు గంజాయి స్వాధీనం

**-అదుపులో ఏడు మంది యువకులు -సీఐ మన్నూర్ రూరల్ ప్రసాద్ బాబు**

రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేట మండలంలోని కొత్త బోయినపల్లి లో రూరల్ పోలీసులు ఏడు మంది మంది యువకులను అదుపులో తీసుకొని గంజాయి స్వాధీనం చేసుకొన్నారు. ఈ మేరకు గురువారం పోలీస్ స్టేషన్లో రూరల్ సీఐ ప్రసాద్ బాబు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించినారు. బీహార్ యువకులు ఇతర రాష్ట్రాల నుండి పెద్ద మొత్తములో గంజాయిని తీసుకుని వచ్చి తిరుపతి జిల్లా వడమాలపేట నందు ధాబా నడుపుతూ గంజాయి విక్రయం చేసేవారు. వాహనదారులకు డ్రైవరులకు మరియు చుట్టూ ప్రాంతాలకి రవాణా చేయడం, స్థానిక పెడ్లేర్ పంపిణీ చేయడం చివరకు వినియోగదారులకు విక్రయం చేశారు.ఈ నేపథ్యంలో గంజాయి విక్రయించే ఏడు మంది యువకులను కొత్త బోయినపల్లి వద్ద అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 10 %ఖ+% ల గంజాయి, 06 సెల్ ఫోన్లు,3000 రూపాయల నగదు ను స్వాధీనం చేసు కున్నారు.అదుపులోకి తీసుకున్న యువకు లను రిమాండ్ కు తగిలించినట్లు సిఐ ప్రసాద్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రసాద్ బాబు హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ కానిస్టేబుళ్లు రవి, నాయుడు, రాజు, మన్నూర్ రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అనంత ప్రేమ.. అపార దయామయుడు ఏసుప్రభువు

**-మండల టీడీపీ అధ్యక్షులు భానుగోపాల్ రాజు**






**వీరబల్లి,మేజర్ న్యూస్ :** మనందరిపై అనంత ప్రేమ ..అపార దయలను కురిపించే ఆ దయామయుడే ఏసుప్రభువు అని మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న చర్చిలో గురువారం కూటమి నాయకులతోపాటు క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరి,సోదరులతో కలిసి ప్రార్థనల లో పాల్గొన్నారు. క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన విధంగా క్రైస్తవ సోదరులపై దాడులను కూటమి ప్రభుత్వం పూర్తిగా నియంత్రించింది అన్నారు. కుల మతాలకతీతంగా అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు. సమాధుల తోటకు అవసరమైన స్థలాన్ని మన ఇంచార్జ్ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. మన సోదరుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగసుబ్బయ్య నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ చలపతి జనరల్ సెక్రెటరీ రామాంజనేయులు, జనసేన మండల కన్వీనర్ వెంకటేష్, సొసైటీ డైరెక్టర్ లక్ష్మిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు రమణ నాయుడు, ఐ టి డి పి మండల కన్వీనర్ నాగ వెంకటరమణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అల్లి బాబు, బీసీ నాయకులు రామచంద్ర, విజయభాస్కర్, నాగప్ప నాయుడు, జనసేన సీనియర్ నాయకులు జయరామయ్య ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## షెకీనా పెయిథ్ పౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం

**- మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ప్రశంసలు**

**- నిరుపేదలకు పెద్దఎత్తున వస్త్ర,అన్నదాన కార్యక్రమం**





**మదనపల్లె,మేజర్ న్యూస్ :** షెకీనా పెయిథ్ పౌండేషన్ సేవా కార్యక్రమాలు అమోఘమని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ ప్రశంసించారు.ప్రేమ,కరుణ,క్షమ,సహనం,శాంతి,సందేశం తన జీవితం ద్వారా మానవాళిని అందించిన మహోన్నత వ్యక్తి ఏసుక్రీస్తు అని ఆయన కొనియాడారు.మదనపల్లె షకీనా సిఎస్ఐ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు నిసార్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్ సోదర,సోదరీ మణులు వారి కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.పాస్టర్ దేవిడ్ రాజ్ ఆశీస్సులు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాటి మనుషుల పట్ల మనం చూపే ప్రేమ,ఆప్యాయత,చిరకాలం నిలిచే వుంటుందని సందేశమిచ్చిన దైవ కుమారుడు ఏసుక్రీస్తు అన్నారు.క్రీస్తు దీవెనలు ఎల్లప్పుడూ ప్రపంచ మానవాళిపై ఉండాలని కోరుకున్నారు.అనంతరం ప్రజలకు వస్త్ర,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాల్‌చంద్ర శేఖర్,ఈశ్వర్ నాయక్,దినేష్, వికాస్,వేణుగోపాల్ రెడ్డి,రిచీ,నరసింహులు నాయుడు,కొత్తపల్లె మహేష్ బాబు,క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రాజేష్,కార్యదర్శి మయూర్ రెడ్డి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,చెన్నక ృష?,యూనస్,విషు?వర్ధన్ రెడ్డి,నవాజ్ అలీ ఖాన్,ఖిజార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలం విషయమై ఇరువురి మధ్య ఘర్షణ

**- ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు : కేసు నమోదు చేసిన పోలీసులు**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** మండలంలోని కంబాలపల్లిలో నివాసముంటున్న శంకరకి అదే గ్రామంలో కాపురముండే మాపిరెడ్డి కుమారుడు శివారెడ్డికి బీరంగి గ్రామం కంబాలపల్లిలో ఇంటి జాగా విషయమై మనస్పర్ధలు కలవు.ఈ విషయంగా మదనపల్లి సివిల్ జడ్జి కోర్ట్ నందు కేసు కూడా పెట్టారు.కోర్టు నందు కేసు పెట్టినప్పుడు నుండి చెవిరెడ్డి అన్న అతను చంపుతానని బెదిరిస్తూ ఉన్నాడు.సదరు స్థలమునందు చెవిరెడ్డి చెత్త కుప్పలు వేశాడు.సదరు కుప్పలను తీసివేయమని శంకర కుటుంబీకులు చెపుతున్న వినకుండా వారిపైకి ఘర్షణకు దిగేవారు.ఈ నేపథ్యంలో గురువారం ఉదయం 6 గంటల ప్రాంతంలో శంకర చెత్త వేసి తిరిగి వస్తూ ఉండగా అదే సమయంలో అక్కడ మాటు వేసి ఉన్న చెవిరెడ్డి శంకరని అసభ్యకరంగా తిట్టి చంపాలనే ఉద్దేశంతో కొడవలితో తలపైన నరికి బలమైన రక్త గాయం చేశాడు.ఘర్షణలో శంకర ఎడమ చేతికి కూడా రక్తగాయమైంది.అంతట అక్కడే ఉన్న లలిత,రెడ్డప్ప,నారాయణస్వామివారి బారి నుండి శంకరని కాపాడి చికిత్స నిమిత్తం బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి అక్కడ నుండి మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.శంకర భార్య అశ్విని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జన్మదిన వేడుకలు

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :**తంబళ్లపల్లె మండల కేంద్రంలో గురువారం దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ జన్మదిన వేడుకలు బిజెపి, కూటమి నేతలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్రాస్ రోడ్లో బిజెపి జెండా ఆవిష్కరించి వాజ్ పాయ్ చిత్ర పటానికి పూజలు నిర్వహించి భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రమణ, మాజీ అధ్యక్షులు రామస్వామి రెడ్డి, రాఘవరెడ్డి,మగ్గాల లక్ష్మయ్య, సుబ్బయ్య,అసెంబ్లీ కన్వీనర్ శంకర్ రెడ్డి,కొటాల మల్లికార్జున, యుగంధర్,టిడిపి నాయకులు ఉత్తమ రెడ్డి, పురుషోత్తం, యువగళం మనిగే బాలాజీ,నరసింహులు, సుధాకర్ రెడ్డి,వీరాంజనేయులు, పీర్లమాబు, పాల్గొన్నారు.



## పెద్దమండ్యం ఎస్.ఐగా శ్రావణి బాధ్యతలు స్వీకరణ




**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,పెద్దమండ్యం మండల ఎస్.ఐగా శ్రావణి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణకు ప్రత్యేక కృషి చేస్తామన్నారు.ప్రజలు గొడవలు,అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు.ప్రజాసమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యతనిస్తామని ఆమె స్పష్టం చేశారు.నూతన ఎస్.ఐ శ్రావణికి పోలీస్ సిబ్బంది,మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

## తంబళ్లపల్లె ఎస్సైగా అనిల్ కుమార్ బాధ్యతలు



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె ఎస్సైగా అనిల్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఏఎస్ఐ నజీర్ భాష, సిబ్బంది ఘనంగా సన్మానించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మల్లయ్య కొండ మహాశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో శాంతి భద్రతలు పరిరక్షణతో పాటు ఆ సాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని తెలిపారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి సిబ్బందితోపాటు ప్రతి ఒక్కరూ మండలంలో నేర రహిత సమాజం కోసం సహకరించాలన్నారు.

## వీరబల్లి మండలం నూతన ఎస్సైగా సుస్మిత



**వీరబల్లి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండల నూతన ఎస్సైగా సుస్మిత గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న నరసింహారెడ్డి బదిలీ మీద గాలివీడుకు వెళ్ళినట్టు తెలిపారు. ఎస్ఐ సుస్మిత మాట్లాడుతూ ప్రజలకు ఎవరికైనా సమస్య వస్తే తమ దృష్టికి తేవాలని వారికి తమ వంతు న్యాయం చేస్తానని తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు...

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలో గురువారం క్రిస్మస్ పండగ సందర్భంగా క్రిస్టియన్ సోదరులు పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని 16 పంచాయతీలలో గల చర్చలను విద్యుత్ కాంతులతో అలంకరించారు. విశ్వవాని చర్చిలో పాస్టర్ నాగేంద్రుడు, నాగరాజులు, మదనపల్లి రోడ్డులో గల చర్చి ఫాస్టర్ శ్రీనివాసులు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గల చర్చి, బురకాయలకోట వద్ద గల సెంట్రల్ స్కూల్ చర్చి, పాత ములకలచెరువు చర్చి ఫాస్టర్ రామచంద్ర, తదితర చర్చిలలో క్రిస్మస్ పండుగ సందర్భంగా కేక్ కట్ చేశారు. బైబిల్ లోని సందేశాలను, మంచి వాక్యాలను చదివి వినిపించారు. అనంతరం ప్రార్థనలు నిర్వహించారు. అన్ని చర్చలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.క్రిస్టియన్ సోదరులు ఉదయం నుండి సాయంకాలం వరకు చర్చలలో ప్రార్థనలు నిర్వహించి ఆనందంగా గడిపారు.

**తంబళ్లపల్లెలో...**

తంబళ్లపల్లె మండలంలో గురువారం క్రిస్టియన్ సోదరులు క్రిస్మస్ పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. తంబళ్లపల్లె మండల కేంద్రంలోని చర్చిలో పాస్టర్ పాల్ రాజ్ ఏసుక్రీస్తు ప్రవచనాలు బోధించారు. ఏసు ప్రభువు మనిషిలో ప్రేమ, దయ, కరుణ, క్షమా గుణం కలిగి నిస్వార్థంగా మానవ సేవ చేయాలని ప్రబోధించినట్లు హితబోధ చేశారు. అనంతరం ఆర్.ఎం.పి డాక్టర్ మున్నా పేదలకు బెడ్ షీట్లు పంపిణీ చేశారు. పలువురు దాతలు అన్నదానం, పలు రకాల సేవలు చేశారు. అదేవిధంగా ఎద్దుల వేమన్న గారి పల్లి, క్రాస్ రోడ్,ఏటిగడ్డ పల్లి, రేణుమాకులపల్లి, ఉప్పులూరి వాండ్లపల్లి, పంచాలమర్రి,కుక్క రాజు పల్లి చర్చల్లో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఆంజనేయులు, పోర్టు నరసింహులు, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, దేవ శిఖామణి, రామలక్ష్మమ్మ, క్రిస్టియన్ సోదరులు పాల్గొన్నారు.









## లూథరన్ చర్చి నందు క్రిస్మస్ వేడుకల్లో టీడీపీ ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణం టోల్ గేట్ వద్ద ఉన్న లూథరన్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని, కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు ,సోదరీ మణులకు రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందరరేగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, క్రీస్తు చూపిన ప్రేమ, క్షమ, సహనం, సేవ వంటి విలువలు ఈనాటి సమాజానికి మరింత అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లొ టిడిపి నాయకులు మౌలా చర్చి సంఘ పెద్దలు నాయకులు పాలెం బాను, సునీల్ పలువురు క్రైస్తవ సోదరులు తో పాటు కూటమి నాయుకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.అనంతరం ఆయనకు క్రైస్తవ పండుగ సందరరేగా ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డికి క్రైస్తవ సంఘం పెద్దలు శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## ముక్కా రూపా నంద రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో భారీగా చేరికలు

### టిడిపి నాయకులు ఆకేపాటి సుకుమార్ రెడ్డి





**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో వైసీపీకి షాక్ తగిలింది.టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని కొంతమంది టీడీపీలో యువకులను ఇన్చార్జి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.యువత గళం టీడీపీవైపు ముక్కా రూపానంద రెడ్డి సమక్షంలో రైల్వే కోడూరు ఆయన పార్టీ కార్యాలయంలో టీడీపీ లోకి భారీ చేరికలు జరిగాయి. ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో యువ శక్తి టీడీపీ బలం వైసీపీని వీడిన యువకులు చాలా వరకు ఉన్నారని సుకుమార్ రెడ్డి తెలిపారు.రైల్వే కోడూరులో రాజకీయ వేడి ముక్కా రూపానంద రెడ్డి నేత ృత్వంలో టీడీపీలో చేరిన యువతతో బలం పెరిగింది.స్థానిక మండలంలోని అనంతరాజంపేట, కోడూరు టౌన్ ప్రాంతాలకు చెందిన యువకులు వైసీపీని వీడి టీడీపీ పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమం అకేపాటి సుకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సమక్షంలో జరిగినాయని సుకుమార్ రెడ్డి అన్నారు.ఈ సందరరేగా పోలి జస్వంత్ రెడ్డి, వత్తలూరు సాయికుమార్ రెడ్డి, పిల్లకళ్ల మంజు రెడ్డి, రూపేష్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, నరేష్, పవన్ కుమార్, హేమంత్ రెడ్డి తదితర యువకులు టీడీపీ కండువాలు కప్పుకుని పార్టీ సిద్ధాంతాలకు మద్దతు ప్రకటించారు.యువత భవిష్యత్తును ద ృష్టిలో పెట్టుకొని, అభివ ృద్ధి మరియు సంక్షేమాన్ని సమతుల్యంగా అమలు చేసే తెలుగుదేశం పార్టీ విధానాలపై విశ్వాసంతోనే తాము టీడీపీలో చేరుతున్నామని యువకులు తెలిపారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివ ృద్ధి కార్యక్రమాలు, యువతకు అవకాశాలు కల్పించే విధానాలు తమను ఆకర్షించాయని పేర్కొన్నారు.ఈ సందరరేగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ యువతే పార్టీకి బలం అని, యువకులు పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరడం ప్రజల్లో మారుతున్న రాజకీయ ద ృక్పథానికి నిదర్శనమని అన్నారు. రాబోయే రోజుల్లో రైల్వే కోడూరు నియోజకవర్గంలో టీడీపీ మరింత బలపడుతుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆకేపాటి సుకుమార్ రెడ్డి తో పాటు పందేటి వెంకట రామరాజు,మౌలా పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీస్థాయిలో పాల్గొన్నారు.





## క్రిస్మస్‌ను పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే కొరముట్లకు ఘనంగా సన్మానం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని రెడ్డివారిపల్లెలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన స్వగ్రామం నందు మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జి కొరముట్ల శ్రీనివాసులుకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనకు వైసీపీ జిల్లా యూత్ వింగ్ సెక్రెటరీ దమ్ము రఘు, ఆయన అనుచరులతో శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.అదే కోవలో పండుగను సందరరేగా దమ్ము రఘు అనుచరులతో సహా ఆకేపాటి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులుకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ,పుల్లంపేట ఎంపిటిసి ముద్దా బాబుల్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, కిషోర్ రెడ్డి,చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, కొండూరు అజయ్ రెడ్డి, జిల్లా యువజన అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి నరేష్ సిద్దు రఫీ గునిశెట్టి రమేష్ డివి రమణ సిద్దయ్య, స్థానిక జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, నారాయణమ్మ మాదినేని వెంకటరెడ్డి,ముప్పాల హేమన వర్మ దీపక్ రెడ్డి తో పాటు వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరులు అత్యంత వైభవంగా క్రిస్మస్ పండుగను గురువారం జరుపుకున్నారు. తెల్లవారు జామున లేచి స్నానాలు చేసి నూతన బట్టలు ధరించి ఉదయం 10 గంటలకే చర్చిలకు చేరుకున్నారు. పాస్టర్లు ఏసుక్రీస్తు వృత్తాంతాన్ని చదివి వినిపించారు. యేసును నమ్ముకున్న వారు బాగుపడ్డారే కానీ చెడిపోయిన వారు లేరు. ప్రపంచంలోని క్రైస్తవులు అందరితో పాటు ఇతర కులస్తులు కూడా ఏసుప్రభు పై నమ్మకం ఉంచారు. వారి ప్రబోధనలు అందరికీ ఆదర్శమని పాస్టర్ తెలిపారు తరువాత ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొన్ని చర్చిలలో నిత్యవసర సరుకులు కూడా పేదలకు పంపిణీ చేశారు.

## మాజీ ఎమ్మెల్యే రెడ్డివారిపల్లిలో ఇచ్చిన విందులో పాల్గొన్న వైసిపి నాయకులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు స్వగ్రామమైన రెడ్డివారి పల్లి నందు ఏర్పాటుచేసిన ప్రత్యేక విందులో పాల్గొన్న వైయస్సార్సీపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజంపేట శాసనసభ్యులు అకేపాటి అమర్నాథ్ రెడ్డి, కడప పార్లమెంటు నియోజకవర్గల పరిశీలకులు కొండూరు అజయ్ రెడ్డి, కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజ రెడ్డి , మరియు అభిమానులు కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**నందలూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గురువారం క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. డిసెంబర్ 25 న యేసు క్రీస్తు జన్మించినరోజు ను క్రిస్టమస్ గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది అని చర్చ్ ఫాదర్ తలారి రమేష్ బాబు అన్నారు. క్రీస్తు జననం ప్రపంచ మానవాళికి రక్షణ అని, యేసుక్రీస్తు ఈ లోకంలో ఉన్న వారందరికీ శాంతి, ప్రేమ, సంతోషం వచియున్నాడు అని , మానవాళిని పాపము, దాస్యము నుండి విడుదల కలిగించుటకు పరము విడి శరిరదారిగా జన్మించి వచ్చాడని అన్నారు. ప్రభువు నుండి మనము నేర్చుకోవలసినవి విలువలు, విధేయత, కరుణ, దయా, క్షమా గుణం, వినయం అని అన్నారు. చిన్నారి బాల యేసు దీవెనలు ఈ ప్రపంచ మానవాళిపై కురిపించాలని ప్రార్ధనలు చేశ్యడం జరిగిందని ఫాదర్ రమేష్ అన్నారు.







# దేశ ప్రగతికి గట్టి పునాదులు వేసిన వాజ్ పేయి

**-మండల టీడీపీ అధ్యక్షులు ఎం. భానుగోపాల్ రాజు**

**వీరబల్లి,మేజర్ న్యూస్:** అటల్ బిహారి వాజ్ పేయి మన దేశ ప్రగతికి గట్టి పునాదులు వేసి అభివృద్ధికి తీవ్రంగా కృషి చేశారని మండల టిడిపి అధ్యక్షులు భాను గోపాల్ రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో గురువారం బిజెపి సీనియర్ నాయకులు నరేంద్ర గౌడ్, మండల కన్వీనర్ అనంతరాజుల ఆధ్వర్యంలో అటల్ బిహారి వాజ్ పాయ్ శతజయంతి ఉత్సవాలను నిర్వహించారు. భరతమాత, వాజ్పేయి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణ చతుర్భుజి ని నిర్మించి మన దేశ రహదారుల రూపురేఖలని మార్చి వేశారని కొనియాడారు. అను పరీక్షలు నిర్వహించి అప్పట్లో శత్రుదేశాలకు హెచ్చరిక చేశారని గుర్తు చేశారు. మన దేశ అభివృద్ధికి ఎన్నో చర్యలు చేపట్టి చరిత్ర తిరగరాసారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగసుబ్బయ్య నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ చలపతి జనరల్ సెక్రెటరీ రామాంజనేయులు, సొసైటీ డైరెక్టర్ లక్ష్మిరెడ్డి, తెలుగు యువత కన్వీనర్ రమణ నాయుడు, ఐ టి డి పి మండల కన్వీనర్ నాగ వెంకటరమణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అల్లి బాబు, బీసీ నాయకులు రామచంద్ర, విజయభాస్కర్, నాగప్ప నాయుడు, జనసేన సీనియర్ నాయకులు జయరామయ్య ,పవన్ ,బిజెపి నాయకులు బాలాజీ గౌడ్ ,మునీంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడిగా ఓబినేని రంగయ్య యాదవ్

**-తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటా**

**-బీసీలను గుర్తించేది తెలుగుదేశం పార్టీ**



**చిట్వేలి, మేజర్ న్యూస్:** పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించే తత్వం బీసీల పట్ల ఆధర అభిమానం తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు బీసీలను గుర్తించిన ఘనత ఆ పార్టీకే దక్కుతుందని నిదర్శనం రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులుగా తనను ప్రకటించడం గర్వంగా భావిస్తున్నానని నూతనంగా రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఓబినేని రంగయ్య యాదవ్, అన్నారు. గురువారం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావడానికి ముఖ్య కారకులైన తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ రావు యాదవ్, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుఖవాసి ప్రసాద్ బాబు,రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి, రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు,రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి, చిట్వేలి మండల టిడిపి యువ నాయకులు రాజు కుంట నరసింహ, వారందరికీ కృతజ్ఞుడనై తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని పార్టీ నా మీద పెట్టుకున్న నమ్మకానికి కట్టుబడి ఉంటానని ఆయన వెల్లడించారు. పదవి నాకు అలంకారం కాదని ఒక బాధ్యతగా తీసుకొని తెలుగుదేశం పార్టీకి సేవలందిస్తానని తెలియజేశారు. పార్టీ అభివృద్ధి కోసం అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. చిట్వేలి మండల పరిధిలోని ఓ మారుమూల గ్రామమైన చెర్లోపల్లి ,లో ఓబినేని పరదేశి, రైతుకు జన్మించిన నేనునా తల్లిదండ్రులకు ఈ సందర్భంగా పాదాభివందనాలు తెలియజేస్తున్నానన్నారు. పుట్టిన ఊరు గర్వించదగ్గగా పార్టీ కోసం పని చేస్తానన్నారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, అడుగుజాడల్లో కలిసికట్టుగా ఆయన ఆశయాల కోసం పార్టీ అభివృద్ధి కోసం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వెల్లడించారు. బాధ్యతలు అప్పచెప్పిన పార్లమెంట్ పరిధిలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన వెల్లడించారు.

# మిట్స్ వర్శిటీ ఎన్.సి.సి విద్యార్థిని అద్వితీయ ప్రతిభ

**- నేషనల్ లెవల్ అడ్వెంచర్ క్యాంప్ విజయవంతంగా పూర్తి**

**- ప్రశంసించిన ఛాన్సులర్ డాక్టర్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి**

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని,ఎన్.సి.సి క్యాడెట్ ఆర్.లాస్య ప్రియ,ఉత్తరాఖండ్‌లోని నెహ్రూ ఇనిస్టిట్యూట్ అఫ్ మౌంటెనీరింగ్ శిక్షణా కేంద్రం నిర్వహించిన నేషనల్ లెవెల్ అడ్వెంచర్ మరియు మౌంటెనీరింగ్ క్యాంప్‌ను విజయవంతంగా పూర్తి చేసిందని యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ శిక్షణలో దేశనలుమూలల నుండి 400 మందికిపైగా క్యాడెట్స్ పాల్గొనగా అందులో మిట్స్ విద్యార్థిని పాల్గొనడం గర్వకారణమన్నారు.ఈ శిక్షణా కేంద్రంలో ఎన్.సి.సి క్యాడెట్లకు పర్వతారోహణ,రాక్ క్లైంబింగ్,ట్రెకింగ్ వంటి కఠిన శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రకృతి సవాళ్ళను ఎదుర్కుంటూ జట్టు భావనతో పని చేయడం,దేశ సేవకు సిద్దమవడం వంటి విలువలు పెంపొందుతాయన్నారు. ప్రతి క్యాడెట్ కూడా తమవంతు దేశ రక్షణకు పాటుపడాలన్నారు.ప్రతి సంవత్సరము ఎన్.సి.సి క్యాడెట్స్ తమ యూనివర్సిటీకి ఎంతో పేరు ప్రతిష్టలను తీసుకువస్తున్నారని,ఇది ఇలాగె కొనసాగాలని ప్రతి క్యాడెట్ ప్రతి క్యాంపుకు వెళ్లాలని ఆయన అన్నారు.శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన క్యాడెట్ లాస్యప్రియను యూనివర్సిటీ ఫౌండర్ అండ్ చాన్సల్లర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మరియు ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ఎన్సీసీ ఆఫీసర్ కెప్టెన్ ఎన్.నవీన్ కుమార్,35 ఆంధ్ర బెటాలియన్ చిత్తూర్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ మోనిష్,ఎన్.వి,అడ్మినిస్టేటివ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ పీ.లోకనాథన్ మరియు తిరుపతి గ్రూప్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సత్యేంద్ర దయా తదితరులు అభినందనలు తెలియజేశారు.






సూర్య
www.suryaa.com



# నేడు రైల్వే కోడూరులో రూపన్న ప్రజా దర్బార్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** శుక్రవారం టీడీపీ పార్టీ ఇంచార్జీ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తారు. రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1. గంటల వరకు, రైల్వే కోడూరు రాఘవరాజుపురం టిడిపి ఆఫీస్ వద్ద రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జీ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రజలను స్వయంగా కలుసుకుని వారి వినతిలను స్వీకరిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తమ సమస్యలను ప్రత్యక్షంగా తెలియజేయవలసిందిగా కోరారు. అనంతరం ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో మధ్యాహ్నం 3:30 గంటలకు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పెనగలూరు మండల టీడీపి నాయకులతో, కార్యకర్తలతో ప్రత్యేక మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పెనగలూరు మండల నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు, ప్రజలు,మీడియా వారు హాజరు కావలసిందిగా కోరుతున్నారు.

# పీలేరులో భూ వివాదంలో మాజీ సైనికుడిపై దాడి



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు లోని కోటపల్లికి చెందిన మాజీ సైనికుడు మహేశ్వర్ రెడ్డి బావమర్ధి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి చెందిన భూమిని తిరుపతి మార్గంలోని ఆర్టీవోఆఫీస్ వెనుక ఉండడంతో గురువారం ఉదయం 9 గంటలకు జరిగిన భూ వివాదంబావమర్ధి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కి చెందిన భూమిని సినిమా థియేటర్ నిర్వాహకులు అమర తదితరులు ఆక్రమిస్తున్నారని లక్ష్మీ ప్రసాద్ రెడ్డితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లిన మాజీ సైనికుడు మహేశ్వర్ రెడ్డి పై విచక్షణ రహితంగా 20 మందితో తమపై దాడి చేసి గాయపరిచారని బాధితుడు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ దాడి లో తలకు గాయాలపాలై ప్రభుత్వం ఆసుపత్రికి చేరిన ప్రధమచికిత్స చేయించుకున్నారని, బామ్మర్ధి అయినటువంటిలక్ష్మీ ప్రసాద్ రెడ్డి తాను తృటిలో ప్రమాదం తప్పించుకుని పారిపోయానని లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది .

# ఎంపీపై అభిమానం చాటుకున్న కొత్తపల్లె మహేష్ బాబు

## - మిథున్ రెడ్డికి ఆయన చిత్రపటం బాహుకరణ



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై మదనపల్లె మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లె మహేష్ బాబు అభిమానం చాటుకున్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పర్యటనకు విచ్చేసిన సదుం ఇమ్రాన్,కో-ఆప్షన్ మెంబర్ జావేద్ బాషా,శివ సందీప్,రియాజ్ తదితరులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా తన అభిమాన నాయకుడికి ఆయన అందమైన చిత్రపటాన్ని బహుమతిగా అందించారు. ముందుగా ఎంపీ మిథున్ రెడ్డి,మహేష్ బాబును ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని,కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని నిస్సార్ అహ్మదుతో కలిసి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. నమ్ముకున్న నాయకులు,కార్యకర్తలకు అందువలన అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం మహేష్ బాబు మాట్లాడుతూ యువ నాయకుడు ఎంపీ మిథున్ రెడ్డి అంటే తనకు అంతులేని అభిమానమన్నారు. అతి చిన్న వయసులోనే మూడుసార్లు రాజంపేట పార్లమెంటు సభ్యుడిగా ఎంపికై దేశ రాజకీయాలను ఆకర్షించారని ప్రశంసించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దిరెడ్డి కుటుంబం నిరంతరం పనిచేస్తోందని కొనియాడారు. ఎంపీ మిథున్ రెడ్డిని కలుసుకోవడం తనకు ఎప్పుడు ప్రత్యేకమైనని చెప్పుకొచ్చారు.

# లక్కిరెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్‌గా జి.శోభ బాధ్యతలు




**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ నందు మహిళా సబ్ ఇన్స్పెక్టర్ జి.శోభ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ చట్ట వ్యవస్థలను మరింత పటిష్టం చేస్తామని తెలిపారు. నేరాల నియంత్రణ, ప్రజలతో సమన్వయం పెంచుతూ పోలీసు సేవలను మరింత సమర్ధవంతంగా అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీలపై దాడులు మానవ హక్కులపై నేరం

## -వారిని రక్షించేందుకు దౌత్య పరమైన వత్తిడిని పెంచాలి

## -మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీలపై కొనసాగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం స్పష్టం చేశారు. ఈ దాడులు కేవలం మతపరమైన ఘర్షణలు కాదు, అవి మానవ హక్కులపై జరిగిన బహిరంగ నేరాలు అని ఆమె వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్ ఏర్పాటుకు భారతదేశమే కారణం. అదే దేశంలో మైనార్టీలపై హింస అమానుషం అని ఆమె అన్నారు. 1971లో బంగ్లాదేశ్ ఏర్పాటుకు భారతదేశం తన సైనిక శక్తిని, రాజకీయ మద్దతును, మానవతా విలువలను ఉపయోగించి చారిత్రక పాత్ర పోషించిందని ఆమె గుర్తు చేశారు. అప్పుడు లక్షలాది శరణార్థులకు ఆశ్రయం ఇచ్చి, తమ వనరులను త్యాగం చేసి బంగ్లాదేశ్‌కు స్వేచ్ఛను అందించిన దేశం భారత్ అని తెలిపారు. అలాంటి భారతదేశం మద్దతుతో నిలిచిన బంగ్లాదేశ్‌లోనే ఇప్పుడు హిందూ మైనార్టీలు భయం, అణచివేత, హింసకు గురవడం దురదృష్టకరం అని సయ్యద్ మెహతాజ్ బేగం అన్నారు. భారత్ బంగ్లాదేశ్‌కు అందించిన లాభాలు కానీ నేడు అదే దేశం భారతీయ విలువలను మరిచిందని ఆమె అన్నారు. భారతదేశం బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం సాధించడానికి మన సైనిక మద్దతు అంతర్జాతీయ గుర్తింపుకు దౌత్య సహకారం కోట్ల రూపాయల అభివృద్ధి సహాయం విద్యుత్, నీటి వనరుల ఒప్పందాలు వాణిజ్యం, రవాణా, ఎగుమతులలో ప్రత్యేక సౌకర్యాలు కోవిడ్ సమయంలో టీకాలు, వైద్య సహాయం రైల్వే, పోర్టు, రోడ్డు ప్రాజెక్టుల ద్వారా మౌలిక సదుపాయాల మద్దతు ఇలా బంగ్లాదేశ్ అభివృద్ధిలో భారతదేశం కీలక భాగస్వామిగా నిలిచినా ఇప్పుడు అదే దేశంలో హిందూ మైనార్టీలపై జరుగుతున్న దాడులు రెండు దేశాల స్నేహానికి మచ్చగా మారాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మత సమస్య కాదు ఇది మానవత్వంపై యుద్ధం హిందూ దేవాలయాలపై దాడులు, ఇళ్ల దహనం, మహిళలు పిల్లలపై దాడులు జరుగుతుండటం ప్రజాస్వామ్య దేశానికి తగదని సయ్యద్ మెహతాజ్ బేగం మండిపడ్డారు. ఈ దాడులు మతాల మధ్య పోరు కాదు,ఇవి మానవ హక్కులపై సాగుతున్న భయంకరమైన దాడులు ప్రపంచం నిశ్శబ్దంగా ఉంటే, రానున్న రోజుల్లో ఏ మైనార్టీ సురక్షితంగా ఉండదు. కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ భారత ప్రభుత్వం బంగ్లాదేశ్‌పై దౌత్యపరమైన ఒత్తిడి పెంచాలని ఆమె అన్నారు. అక్కడి హిందూ మైనార్టీలకు పూర్తి భద్రత కల్పించాలనే హామీ తీసుకోవాలని అన్నారు. అంతర్జాతీయ వేదికలపై ఈ అంశాన్ని మానవ హక్కుల సమస్యలుగా లేవనెత్తాలని మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం డిమాండ్ చేశారు.

# నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు : మాజీ ఎమ్మెల్యే కొరముట్ల





**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో లూథరన్ చేర్చి నందు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం పట్టణంలోని టోల్గేట్ ప్రధాన రహదారి వద్ద ఉన్న లూథరన్ చర్చి నందు నిర్వహిస్తున్న ప్రార్థనల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి సంఘ పెద్దలకు, నియోజకవర్గ ప్రజలందరికీ వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గం ఇంచార్జి ,మాజీ ఎమ్మెల్యే కోరముట్ల శ్రీనివాసులు క్రిస్మస్ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి చిట్వేల్ మండల కన్వీనర్ చెవు శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి, రమేష్,చంద్రశేఖర్ రెడ్డి,లింగం లక్ష్మీకర్, సిద్దు రాయల్ తో పాటు పాలెం బాను పలువురు చర్చి సంఘ పెద్దలు తదితరులు భారీ స్థాయిలో పాల్గొని ప్రార్థనలు చేశారు. అనంతరం వారిని పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# భక్తిశ్రద్ధల నడుమ క్రిస్మస్ పర్వదిన వేడుకలు

## - శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణంలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మదనపల్లె ప్రధాన చర్చి అయిన సిఎస్ఐ జెసిఎం చర్చిని అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు. క్రిస్మస్ పర్వదినం ఉట్టిపడేలా డెకరేషన్లు చేశారు. విద్యుత్ కాంతులతో సర్వాంగ సుందరంగా మందిరాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 8:30 గంటలకు క్రిస్మస్ ప్రత్యేక ఆరాధనతో చర్చి పాస్టర్ రెవరెండ్ డాక్టర్ ఆనందరావు ప్రార్థనను ప్రారంభించారు. ఈ సందర్భంగా డేవిడ్ సంజయ్ కొయర్ బృందం ఆలపించిన ప్రత్యేక క్రిస్మస్ గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. లోక రక్షకుడు ఏసుక్రీస్తు అని,ఈలోకాన్ని రక్షించడానికి,ప్రేమ, సంతోషం, సమాధానం,స్నేహం, సౌభ్రాతృత్వం,దయ,కరుణ వంటి సుగుణాలను పంచడానికి ఏసుక్రీస్తు మానవావతారంలో ఈ లోకంలో జన్మించాడని పాస్టర్ ఆనందరావు తన ప్రసంగంలో తెలిపారు. ఈ క్రిస్మస్ పర్వదినాన ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన బాటలో పయనించి అందరి క్షేమం కోసం ప్రార్థనలు చేయాలని,ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా ఆకాంక్షించాలని కోరారు. యేసు పుట్టక మర్మాన్ని గుర్తిరెగి సన్మార్గంలో పయనించినపుడే నిజమైన క్రిస్మస్ మన జీవితాల్లో జరిగినట్లని తెలియజేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరైన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొని క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రైస్తవత్వంలో ఉన్న పేదలకు పక్కా ఇల్లు మంజూరు చేస్తామని,స్మశాన వాటికకు దారిని కల్పిస్తామని,ఎలాంటి అవసరాలు ఉన్న వాటిని నెరవేర్చుతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ లోకాన్ని రక్షించేందుకు యేసుక్రీస్తు వచ్చాడని,తాను కూడా క్రైస్తవ పాఠశాలలో చదువుకొని మంచి క్రమశిక్షణతో ఈ స్థాయికి వచ్చానని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు జునైద్ అక్బరీ,దేవా రమేష్,చర్చి సెక్రెటరీ ఆనందరావు,ట్రెజరర్ భక్తవత్సలం,కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

### పలు ప్రార్థనా మందిరాల్లో క్రిస్మస్ వేడుకలు

మదనపల్లె పట్టణంలోని పలు ప్రార్థన మందిరాల్లో రూరల్ మండల పరిధిలోని ప్రధాన చర్చిలు ప్రార్థనా మందిరాల్లో క్రిస్మస్ పండుగను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పలు చర్చలను ఎమ్మెల్యే మరియు కూటమి నాయకులు సందర్శించి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.






## పాఠశాల 100 సంవత్సరాల ఉత్సవాలు



**నందలూరు మేజర్ న్యూస్:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నాగిరెడ్డిపల్లి 1926 వ సంవత్సరంలో స్థాపించబడి. వేలాది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసిన ఈ పాఠశాల శతాబ్ది వేడుకలు 2026 జనవరి 11వ తేదీన పాఠశాల ఆవరణలో ఘనంగా జరపనున్నట్లు పాఠశాల తల్లిదండ్రుల కమిటీ, ప్రధానోపాధ్యాయులు జి. కృపానందం సంయుక్తంగా తెలిపారు. నూరు సంవత్సరాల కిందట స్థాపింపబడి గతంలో మూర్తయ్య బడి, పాతబడి, అప్పర్ ప్రైమరీ పాఠశాలగా పిలవబడి నేటికీ అనేక మంది విద్యార్థులకు విద్యనందిస్తూ నందలూరు మండలంలోని మొత్తం 71 పాఠశాలల్లో రెండవ శత వసంతాలు పూర్తి చేసుకొని శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు ప్రస్తుతం మండలంలోని ఉపాధ్యాయులను ఆహ్వానం పలుకుతున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఈ పాఠశాలలో చదివి ఇదే పాఠశాల నుండి బదిలీ సర్టిఫికెట్ తీసుకొని ఉన్నత చదువులు చదివి ప్రధానోపాధ్యాయుడిగా తిరిగి ఇదే పాఠశాలలో చేరి తిరిగి ఈ పాఠశాలలో చదివిన వారికి బదిలీ సర్టిఫికెట్ ఇచ్చే సువర్ణ అవకాశం రావడం చాలా ఆనందం గా ఉందని కృపానందం తెలిపారు.

## ఘనంగా సాయినాథ్ జన్మదిన వేడుకలు



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువులో గురువారం తంబళ్లపల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ జన్మదిన వేడుకలు జనసేన నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు జనసేన పార్టీ కార్యాలయం నుండి మూడు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీ చేసి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నరు. అనంతరం జనసేన నాయకులు మధ్య సాయినాథ్ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేసి, రక్తదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ మా అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తూ నియోజకవర్గంలో జనసేన పార్టీ ని మరింత ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులుగా కొమ్మ శివ నియామకం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని బొజ్జవారి పల్లి గ్రామపంచాయతీ చెందిన టిడిపి యువ నాయకుడు కొమ్మా శివ కు రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులుగా పదవి పొందడం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మ శివ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా టిడిపి పార్టీలో విశేష సేవలందిస్తూ రైల్వే కోడూరు మండల అధ్యక్షులుగా సేవలందించి అటు కార్యకర్తగా ప్రస్థానం మొదలుపెట్టి ఈరోజు పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా నాకు అవకాశం కల్పించిన గౌరవ టిడిపి జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, టిడిపి రైల్వే కోడూరు నియోజకవర్గ బాధ్యులు ముక్కా రూపానంద రెడ్డి మరియు టిడిపి కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని తెలియజేస్తూ, నాకు అప్పగించిన ఈ పదవిని ప్రజల యొక్క కష్టనష్టాలను తీరుస్తూ ప్రజా సంక్షేమంలో టిడిపి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అందరికీ దృష్టికి తీసుకెళ్తూ కృషి చేస్తూ పార్టీ ఎదుగుదలకు నేను సైతం ఒక పోరాట యోధుడుగా ముందుకు కొనసాగుతానని ఆయన తెలపడం జరిగింది.

# దేశంలోనే ఉన్నతమైన కుటుంబాలలో డీకే కుటుంబం ఒకటి

**- కుట్రలో భాగంగానే డీకే శ్రీనివాస్,డీకే కల్పజలు అరెస్ట్**

**- తప్పుడు కేసులతో వారి ప్రతిష్టను దిగజార్చలేరు**

**- ప్రముఖ పారిశ్రామికవేత్త కే.అమరనాథ్,రాయల్ గణి స్పష్టం**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కొందరు స్వార్ధపరుల ఆర్థికపరమైన కుట్రలలో భాగంగా మాజీ టిటిడి ఛైర్మన్ స్వర్గీయ డీకే ఆదికేశవులు నాయుడు కుమారుడు,ప్రముఖ పారిశ్రామిక వేత్త డీకే శ్రీనివాస్ ఆయన సోదరి డీకే కల్పజలను అరెస్ట్ చేయడం దుర్మార్గమని డీకే కుటుంబ అనుచరుడు కే.అమరనాథ్,జనసేన పార్టీ జిల్లా నాయకులు రాయల్ గణి ఆరోపించారు. గురువారం పట్టణంలో దేవతా నగర్ నందు గల అమరనాథ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గట్టు చంద్రశేఖర్,గల్లా భాస్కర్,నసీబ్,నరేష్ నాయుడు,సతీష్ కుమార్లతో కలిసి వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరనాథ్,రాయల్ గణిలు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా రాజకీయంగా,సామాజిక సేవల పరంగా డీకే కుటుంబం ఎంతో ప్రసిద్ధి గడిచిందన్నారు. వారు పారిశ్రామికంగా అత్యున్నత స్థానంలో ఉన్నారని,ఆ నేపథ్యంలో ఏపీ,కర్ణాటక,తమిళనాడు తదితర రాష్ట్రాలలో వేలాది ఎకరాలు భూములు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో డీకే శ్రీనివాస్ వద్ద 30 ఏళ్లుగా రఘునాథ్ అనే వ్యక్తి నమ్మకంగా పనిచేస్తున్నారని,అతని పేరిట కొన్ని ఆస్తులను ఉంచారన్నారు. ఆయన అకస్మాత్తుగా మృతి చెందడంతో రఘునాథ్ కుటుంబ సభ్యులు ఓ పోలీస్ అధికారి ప్రమేయంతో డీకే కుటుంబమే ఈ హత్యకు కారణమని తప్పుడు కేసులు బనాయించారన్నారు. అదేవిధంగా రఘునాథకు సంబంధించిన ఆస్తిని కాజేయడానికి తప్పుడు పత్రాలు సృష్టించారని అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. రఘునాథ్ మృతి వెనుక డీకే కుటుంబం ప్రమేయం లేదని ఐదు సంవత్సరాల క్రితమే తీర్పు వచ్చిందని వారు స్పష్టం చేశారు. గతంలో ఎంతోమంది ఎమ్మెల్యే,ఎంపీల గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించి ముఖ్యమంత్రుల ఎంపికలో కీలకంగా డీకే కుటుంబ సభ్యులు వ్యవహరించారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధికి విశేషమైన కృషి చేశారన్నారు. పారిశ్రామికంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించి కొన్నివేల కుటుంబాలకి అండగా నిలిచారన్నారు. అంతేకాకుండా ఉచిత విద్య,వైద్య సేవలను అందిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారన్నారు. అటువంటి వారిపై తప్పుడు పత్రాలు సృష్టించారని అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. త్వరలోనే వీటన్నింటికీ సమాధానం లభిస్తుందని ప్రజలు,అభిమానుల ఆశీస్సులతో అక్రమ కేసులు నుండి డీకే శ్రీనివాస్,కల్పజకు విముక్తి లభిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా డీకే కుటుంబంపై అసత్య ఆరోపణలు మానుకోవాలని వారు హితవు పలికారు.






# జిల్లా సాధన కోసం జలదీక్షలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాజంపేట జిల్లా సాధనకు బలంగా నిలిచి చెయ్యరు నది నందు జేఏసీ, కూటమి నాయకులుతో కలిసి రైల్వే కోడూరు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ జల దీక్ష చేపట్టారు. ప్రజల గళానికి స్వరం వినిపిస్తూ రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలని జేఏసీ నాయుకులుతో కలిసి జల దీక్షను అరవ శ్రీధర్ నిర్వహించారు. నందలూరు చెయ్యేరు నది వద్ద జేఏసీ ఆధ్వర్యంలో రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన జల దీక్ష కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ రాజంపేట జిల్లా సాధన అనేది ప్రజల ఆకాంక్ష అని, దీనికోసం ప్రజలు చేపట్టిన ఉద్యమానికి తాము పూర్తిగా అండగా కూటమి నాయకులు తోపాటు నిలుస్తామని తెలిపారు. రాజంపేటకు జిల్లా హోదా రావడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు పరిపాలనా సౌలభ్యం పెరుగుతుందని, అభివృద్ధి వేగంగా జరుగుతుందని అన్నారు. నా తరపున మా జనసేన పార్టీ అధినాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని స్పందిస్తూ నియోజకవర్గ ప్రజల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, రాజంపేట జిల్లా సాధన కోసం చివరి వరకు పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలిపారు.

# తనకు లభించిన అవార్డు వెల్ విషర్స్ ప్రతిఒక్క సభ్యునికీ అంకితం

**- అవార్డు గ్రహీత గిరీష్ నల్లగుట్ల స్పష్టం**

**- ప్రశంసించిన ఆదిత్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఎబివిపి) 44వ రాష్ట్ర మహాసభల్లో ప్రతిష్ఠాత్మకమైన జనమంచి గౌరీ శంకర్ యువ పురస్కార్ – 2025ను తాను అందుకున్న అవార్డు వెల్ విషర్స్ సంస్థలో ఉన్న ప్రతి ఒక్క సభ్యునికి అంకితమని గిరీష్ నల్లగుట్ల పేర్కొన్నారు. ఆయన అవార్డు అందుకున్న నేపథ్యంలో గురువారం రాయలసీమ పాఠశాల నందు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గిరీష్ నల్లగుట్ల మాట్లాడుతూ తనకు లభించిన ఈ గౌరవం తన ఒక్కడిదే కాదని,గత 14 సంవత్సరాలుగా ఏలాంటి స్వార్థం లేకుండా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న 'వెల్ విషర్స్' సంస్థ సభ్యులు,రక్తదాతలు,దాతల సమిష్టి కృషి ఫలితమేనన్నారు. సామాన్య ఆటో డ్రైవర్ కుమారుడిగా సేవా రంగంలో చేసిన నిరంతర కృషికి రాష్ట్రస్థాయి అవార్డు లభించడం గర్వకారణమన్నారు. అనంతరం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ రామలింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన ఈ అవార్డు మదనపల్లికి రావడం,అందులో తనకు సుపరిచితుడైన గిరీష్ నల్లగుట్ల అందుకోవడం అభినందనీయమన్నారు. తనతోపాటు వెల్ విషర్స్ గ్రూప్ సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పలువురు పట్టణ ప్రముఖులు,సేవా కార్యకర్తలు,విద్యారంగ ప్రతినిధులు పాల్గొని గిరీష్ నల్లగుట్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం సేవా రంగంలో యువతకు మరింత ప్రేరణను ఇచ్చిందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రామలింగారెడ్డి,కూరపర్తి సాయి చైతన్య స్రవంతి నిర్వాహకులు పద్మనాభరెడ్డి,ఎస్.ఐ.రమాదేవి,అరుణ్,కుమార్ నానబాల,తయూబ్, విజయకృష్ణ,శ్రేయస్,నరసింహులు,డాక్టర్ రమణాచారి వెల్ విషర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# బత్యాల భవన్లో అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి వేడుకలు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు స్థానిక బత్యాల భవన్లో అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. సుపరిపాలనను అందించి 21వ శతాబ్దపు భారతదేశానికి దిశానిర్దేశం చేసిన దార్శనిక రాజనీతిజ్ఞుడు అటల్ బిహారీ వాజపేయిని భారతీయ జనతా పార్టీ నాయకులు స్మరించుకున్నారు. ప్రజాస్వామ్యం, జాతీయ ఐక్యత, అభివ ృద్ధిపై ఆయన చూపిన ద ృఢమైన నిబద్ధత నేటికీ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ఈ సందరరేగా వక్తలు పేర్కొన్నారు. రైల్వే కోడూరు పట్టణంలోని గంగమ్మ తల్లి బత్యాల భవన్లో వాజపేయి 101వ జయంతి సందరరేగా ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అభియాన్ కో-కన్వీనర్ తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరగగా, నియోజకవర్గ మాజీ కన్వీనర్ గడ్డం చంగల్ రాజు, మండల అధ్యక్షుడు సాయం శ్రీధర్, ఓబుళవారిపల్లి మండల అధ్యక్షుడు ముక్కా రూపేష్ రెడ్డి పాల్గొన్నారు. మండల పదాధికారులు, సీనియర్ నాయకులు, బీజేపీ శ్రేణులతో పాటు విశ్రాంత ఆర్మీ అధికారులు కూడా హాజరై అటల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందరరేగా నేతలు మాట్లాడుతూ, అటల్ పాలనా కాలంలో చేపట్టిన రహదారులు,మౌలిక వసతులు, విదేశాంగ విధానం దేశ అభివ ృద్ధికి బలమైన పునాది వేసాయని తెలిపారు. రాజకీయాల్లో విలువలు, సంయమనం, సమన్వయ ద ృక్పథాన్ని ప్రతిపాదించిన నేతగా అటల్ చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# నిస్వార్ధమైన రాజకీయ నాయకుడు పఠాన్ ఖాదర్ ఖాన్

**- పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పదవికి సరైన వ్యక్తి**

**- ఘనంగా సన్మానించిన తెలుగుదేశం నాయకులు**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణానికి చెందిన పఠాన్ ఖాదర్ ఖాన్ నిస్వార్థమైన రాజకీయ నాయకుడుగా గుర్తింపు తెచ్చుకున్నారని,రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పదవికి ఆయన సరైన వ్యక్తి అని పెద్దమండ్యం మండల టిడిపి అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ,తెలుగు యువత రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు టి.సుదర్శన్ రెడ్డి,రాజంపేట పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు నటరాజ్ నాయక్ పేర్కొన్నారు.ఇటీవల రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శిగా పఠాన్ ఖాదర్ ఖాన్ ఎంపికైన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో గురువారం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పఠాన్ ఖాదర్ ఖాన్ అవిరాళ కృషి చేస్తున్నారని కొనియాడారు.అంతేకాకుండా సేవా కార్యక్రమాలలోనూ తనదైన గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.ఇప్పటికే ఆయన స్టేట్ హజ్ కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆయన సమర్ధతను గుర్తించి పార్టీ అధిష్టానం రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా నియమించడం శుభసూచకమన్నారు.అనంతరం పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ పార్లమెంటు పరిధిలో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానన్నారు.ముఖ్యంగా తంబళ్లపల్లి నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడ్డ నాయకులు,కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తనకు రాజకీయంగా అండగా నిలుస్తున్న పార్టీ నాయకులు,కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.







# దేశం గర్వించదగ్గ నేత భారతరత్న అటల్ బిహారీ వాజపేయి

**- మదనపల్లెలో ఘనంగా మాజీ ప్రధాని శతజయంతి వేడుకలు**

**- హాజరైన బీజేపీ నాయకులు,కార్యకర్తలు**

మదనపల్లె,మేజర్ న్యూస్ : మాజీ ప్రధాని,భారతరత్న మాజీ అటల్ బిహారీ వాజపేయి దేశం గర్వించదగ్గ నేత అని బిజెపి నాయకులు పేర్కొన్నారు.ఆయన శతజయంతిని పురస్కరించుకొని గురువారం కదిరి రోడ్డు,అన్నమయ్య సర్కిల్ నందు వాజపేయి విగ్రహానికి పూలమాలలు వేసి. నివాళులర్పించారు.మాజీ ప్రధానమంత్రి దివంగత అటల్ బిహారీ వాజపేయి శత జయంతి ఉత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అటల్ స్మృతి సమ్మేళనం పేరుతో సమావేశాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా వాజపేయి వ్యక్తిత్వము వివిధ రంగాలలో ఆయన సాధించిన విజయాలు అనేక అంశాలపై వక్తలు ప్రసంగించారు.వీటిలో ముఖ్యంగా పోక్రాన్ అను పరీక్షలు, కార్గిల్ సమయంలో వారి యొక్క దృఢ నాయకత్వం,ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన వంటి ముఖ్యమైన పరిపాలన దక్షతకు ఉదాహరణలుగా నిలుస్తాయని వివరించారు.వారందించిన సుపరిపాలన వారసత్వాన్ని గౌరవించడానికి దేశపౌరులకు స్ఫూర్తి అందించడానికి అనేక అటల్ జి అద్భుత విజయాలను సమావేశంలో ప్రస్తావించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్ర కుమార్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల కృష్ణమూర్తి,డాక్టర్ అజమతుల్లా ఖాన్,బర్నేపల్లి రవికుమార్,వరదారెడ్డి నారద రెడ్డి,చంబకూరి కృష్ణమూర్తి,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్,బొజ్జప్ప,మండల పార్టీ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి,మఠం కిరణ్ కుమార్,సునీల్ రెడ్డి,పూల నాగరాజ,ఆనంద్ పాల్గొన్నారు.

# చైతన్య సంస్థలో అత్యంత వైభవంగా క్రిస్మస్ వేడుకలు

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : చైతన్య స్వఛరేద సేవా సంస్థలో గురువారం క్రిస్మస్ వేడుకలు చాలా ఆహ్లాద కరమైన,వాతావరణంలో సంస్థ చే నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలను సుందరంగా అలంకరించి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి వ్యాఖ్యతగా జనరల్ సెక్రటరీ కవిత రాణి వ్యవహరించగా శానిటోరియంకు చెందిన శ్రీ విజయ్ కుమార్ ఏవీఎం గుడ్ న్యూస్ విశిష్ట అతిథిగా విచ్చేశారు.కెనడాలో ఉన్నటువంటి విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు మన సంస్థకు ప్రతినెల 25వ తేదీన గత మూడున్నర సంవత్సరాలుగా అత్యంత పోషక విలువలతో కూడిన మాంసాహార భోజనం అందజేస్తూ వస్తున్నారు.పిల్లల ఆటలు, పాటలు,న ృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్,ట్రెజరర్ పట్నం గిరిజమ్మాల్,మొదలియార్ సంఘం నాగరాజు పాల్గొన్నారు.అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.వి.యస్.బాబు మాట్లాడుతూ క్రిస్మస్ అంటే ప్రేమకు ప్రతిరూపమని నిస్వార్ధమైన సేవతోపాటు ప్రతిఫలం ఆశించని పరులకు మేలు చేయడమే క్రిస్మస్ యొక్క అర్థమని క్రిస్మస్ అంటే ఒకరోజు పండుగ కాదని మరియు వారికి సేవ చేసే ఒక అదుతేమైన మానసిక స్థితి అని అన్నారు.జనరల్ సెక్రెటరీ కవిత రాణి మాట్లాడుతూ భిన్నత్వంలో



ఏకత్వం మన భారతదేశము అని విభిన్న కులాలకు మతాలకు కాణాచి అయినా మన దేశంలో ప్రతి ఒక్కరు క్రిస్మసుని కన్నుల పండుగ జరుపుకుంటున్నారన్నారు.ఏవీ ఎం గుడ్ న్యూస్ శానిటోరియం వ్యవస్థాపకులు విజయ్ కుమార్ మాట్లాడుతూ మానవ దేహమే దేవాలయమని మానవ సేవే మాధవ సేవ అని అన్నారు క్రిస్మస్ కేక్ కట్ చేసిన తర్వాత పిల్లలందరికీ మాంసాహారం భోజనం అందజేసి విజయ్ కుమారుని చైతన్య స్వఛరేద సేవా సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మోమెంటో మరియు శాలువాతో సత్కరించడం జరిగినది.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కస్తూరి విశ్వనాథ నాయుడు



**పెనగలూరు, మేజర్ న్యూస్ :**అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలోని అనంతంపల్లి గ్రామం లికర్మేలు ప్రార్ధనా మందిరంలి నందు క్రిస్మస్ వేడుకలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భారీ కేక్ కటింగ్ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం మీ జీవితంలో సంతోషాన్ని నింపాలని మీ ఇంట ఆనందపు కాంతులు వెదజల్లాలని అదేవిధంగా క్రిస్మస్ అంటే ఓ ప్రత్యేకత ఉంది యేసుక్రీస్తు జన్మదిన జరుపుకోవడం ఇది ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులకు ముఖ్యమైన మతపరమైన పండుగ, ప్రేమ, శాంతి, క్రమశిక్షణ మరియు క్షమాపణ సందేశాలను తెలియజేస్తుందని మరియు ఇది బహుమతులు పంచుకోవడం క్రిస్మస్ చెట్లు అలంకరించడం కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపడం అలాగే సాంస్కృతిక వేడుకగా జరుపుకుంటారని ఇది లోక రక్షకుని జననాన్ని గుర్తు చేస్తుందని మరియు నిత్య జీవానికి సంకేతంగా నిలుస్తుందని అలాగే ఏసుక్రీస్తు పుట్టినరోజును పురస్కరించుకొని ఈ వేడుకను జరుపుకుంటారని పాపాల నుండి రక్షించడానికి భూమిపై జన్మించాడని దేవుడు తన కుమారుడిని పంపడం ద్వారా లోకానికి ప్రేమ క్షమ త్యాగాన్ని పరిచయం చేశాడని భావిస్తారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు అనంతరం కస్తూరి విశ్వనాథ నాయుడు మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రఘురాం నీ ఘనంగా సన్మానించినరు ఈ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాథ నాయుడు పాటు క్రిస్టియన్ సోదర సోదరీమణులు అదేవిధంగా కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

# సమస్యలపై ఎంపీకి వినతిపత్రం

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** మండలం గుండా వెళ్తున్న జాతీయ రహదారి పెద్దపాళ్యం గేట్ నుంచి బి.కొత్తకోట మీదుగా తాడిగల్ క్రాస్ లింక్‌రోడ్డు నిర్మాణం మరియు రైల్వే స్టేషనులో రైళ్ల నిలుపుదల విషయమై గురువారం ఎంపీ మిథున్ రెడ్డిని కలిసి చాంబర్ ఆఫ్ కామర్స్ నుండి జితేంద్ర, క్రిష్ణారెడ్డి,వెంకటరెడ్డి,సాంబశివయ్య,సత్యానారాయణ,ఓలేటి ప్రసాద్,రాజేష్ తదితరులు కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి నుండి లింక్ రోడ్డు నిర్మాణం,ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలుపుదలకు చొరవ చూపాలని ఎంపీకి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఇవి జరిగితే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వారు తెలిపారు. దీనిపై ఎంపీ స్పందిస్తూ లింక్‌రోడ్డు నిర్మాణం, రైళ్ల నిలుపుదలకు తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారన్నారు.





## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని, కేక్ కట్ చేసిన ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణం టోల్ గేట్ వద్ద ఉన్న లూథరన్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని, కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదాటిమణులకు శుభాకాంక్షలు తెలిపిన రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి.ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ.. క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, క్రీస్తు చూపిన ప్రేమ, క్షమ, సహనం, సేవ వంటి విలువలు ఈనాటి సమాజానికి మరింత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయుకులు పాల్కొన్నారు.



## పదవ తరగతి మార్కులే విద్యార్థి స్థాయి నిర్దేశిస్తాయి -డైరెక్టర్ వై ఆదినారాయణ రెడ్డి

**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి మండలం ఆదీస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్లో జరిగిన పదవ తరగతి విద్యార్థుల సమావేశంలో పాఠశాల డైరెక్టర్ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రాథమిక మరియు ఉన్నత విద్యా స్థాయి పదవ తరగతి లోనే పరీక్షిస్తారని వారు సాధించిన మార్కులే విద్యార్థుల విద్యా స్థాయిని నిర్దేశిస్తాయి అన్నారు. పిల్లల్లో ప్రతిభ, ప్రగతిని కాంక్షించే తల్లిదండ్రులు పాటించవలసిన నియమాలను జాగ్రత్తలను సూచించారు. ప్రధానోపాధ్యాయులు షాహినా మాట్లాడుతూ క్రమశిక్షణతో ఏకాగ్రతతో పట్టుదలగా చదివి మంచి మార్కులు సాధించాలి అన్నారు. నాగజ్యోతి, అమీర్, అనూష, సబిహా, ఫరాహ మరియు శివకుమార్ లు తల్లిదండ్రులకు విద్యార్థులకు అనేక సలహాలు సూచనలు తెలియజేశారు. తల్లిదండ్రుల సందేహాలను సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులు నివృత్తి చేశారు. 100% ఫలితాలను సాధించేందుకు విద్యార్థులకు అనేక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐకి వందేళ్లు గణ చరిత్ర కలిగిన ఏకైక పార్టీ

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** భారత గడ్డపై సీపీఐకి వందేళ్ళు శత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని మాదరాజు గంగాధర్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు తెలిపారు. రైల్వే కోడూరు భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాదరాజు గంగాధర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి 100 ఏళ్లు పూర్తి చేసుకొన్న సందర్భంగా డిసెంబర్ 26 నుండి జరిగే శత వార్షికోత్సవానికి అన్నమయ్య జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు 1925 , డిసెంబర్ 26 ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిర్భవించిన సీపీఐ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సీపీఐ దేశంలో వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, సీపీఐ మాత్రమే దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న అనేక మంది త్యాగాలు చేశారు జైలుకెళ్లారు ప్రాణాలు సైతం తృణపాయంగా అర్పించారు ఆ పోరాటంలో పాల్గొన్న వారందరినీ స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించారుసీపీఐ పేదల భూముల కోసం, భుక్తి , విముక్తి కోసం పోరాటాలు చేసింది స్వాతంత్ర్యానంతరం కూడా సీపీఐ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేసింది కమ్యూనిస్టు పార్టీ చరిత్ర, త్యాగాలను నేటి తరం తెలుసుకోవాలిఅన్నమయ్య జిల్లాలోని ఆరు




నియోజకవర్గాలలో భారత కమ్యూనిస్టు పార్టీ జండా ఆవిష్కరణ లు ఘనంగా నిర్వహించాలని కోరారు మన రైల్వే కోడూరులో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు,ప్రజా సంఘాల నాయకులు అభిమానులు ఎక్కువ సంఖ్యలో హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం





**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్.**
రైల్వే కోడూరు పట్టణంలో 29వ గురువారం తొలికొండ పార్వతి, గుంటూరు రాము సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు.
అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయులు ప్రారంభించారు.స్థానిక పట్టణం బలిజవీధిలో ఉన్న శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ ద్వారా 29వ గురువారం శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద కమిటీ సభ్యులు , దాతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ కళ్యాణ మండపం ద్వారా చేపట్టామని ప్రతి గురువారం ఈ అన్నదాన కార్యక్రమం శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద నిర్వహిస్తామని తెలియజేశారు., ఈ అన్నదాన కార్యక్రమానికి ఒకవేళ దాతలు ఎవరైనా ముందుకు వస్తే వారి పేరుతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.అమ్మవారు అనుగ్రహిస్తే నిత్య అన్నదానం చేయాలనే తన ఆకాంక్షను బత్యాల చంగల్ రాయలు ఈ సందర్భంగా వెల్లబుచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దాతలు మరియు భక్తులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## పలు పార్థివదేహాలకి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణం అంకమ్మనగర్ నివాసి భవనాసి రెడ్డయ్య, రైల్వేకోడూరు పట్టణం రంగనాయకులపేట నివాసి గూడూరు సుబ్బమ్మ మృతి చెందగా గురువారం వారి పార్థీవదేహాలకి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

